# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 29: విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాజీవ్ గృహకల్ప, బారుగూడెం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.50 లక్షల చొప్పున నిర్మించనున్న అదనపు తరగతుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గోళ్లపాడులో ఉన్నత పాఠశాల బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి సైకిళ్లు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఈవో సోమశేఖర శర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరి నాథబాబు, ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

**బాలికలకు సైకిళ్లు పంపిణీ**

కూసుమంచి,(తిరుమలాయపాలెం), అక్టోబర్ 29: ప్రాథమిక విద్య పునాదులు మంచిగా ఉంటే.. భవిష్యత్‌కు మార్గదర్శకంగా మారుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం పాఠశాలలో పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్లను మంగళవారం మండలంలోని బాలికలకు పంపిణీ చేశారు.

**సమస్యలపై మంత్రికి సీపీఎం వినతి**

సర్వే నెంబర్‌లో అక్రమణలకు గురైన భూమిని ఐటీఐ కాలేజీకి ఇవ్వాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేశారు.

# సిటీ ఆర్మ్‌డ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్ హౌజ్

ఆయుధాల గురించి వివరిస్తున్న అడిషనల్ డీసీపీ

మామిళ్లగూడెం, అక్టోబర్ 29: పోలీస్ ఓపెన్ హౌజ్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీపీ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఖమ్మంలోని సిటీ ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఏడీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసులు వినియోగించే ఆయుధాల గురించి, వాటి పనితీరును గురించి విద్యార్థులకు స్వయంగా వివరించారు. అనంతరం పోలీస్ అమరవీరుల ఔన్యాత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఆర్ఐ కామరాజు, ఐటీ కోర్ టీమ్ ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొణిజర్ల, అక్టోబర్ 29: మానవ అక్రమ రవాణా గురించి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాను కట్టడి చేయడం సాధ్యమేనని పోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు పిలుపునిచ్చారు. స్కాప్ అర్డి మా చాన్జెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పల్లిపాడులోని కార్తీక్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కే.సుజాత, మాధవరెడ్డి, రామారావు, బాలాజీ, ఖలీల్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనకల్లు, అక్టోబర్ 29: మండల పరిధిలోని రాయన్నపేటలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూర మణి అధ్యక్షతన మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు మానవహక్కులు–మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, హ్యుమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మోదుగు వినోద్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, ట్రెజరర్ కువ్వారపు విజయరావు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కర్నాటి నరేష్**, తండ్రి: **వెంకటేశ్వరరావు @ వేంకటేశ్వర్లు**, **వయస్సు** : 30 సం॥లు, **నివాసం** : మల్లారం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల **1** రోజులో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిష్ట్రారు వారి పరిధి, మధిర మండలం, మల్లారం గ్రామ పంచాయితీ, మల్లారం గ్రామములో గల 470.98 చ॥గజములు విస్తీర్ణముగా గల స్థిరాస్తి స్థలము, మరియు ఇట్టి స్థలములో గల ఇ.నెం. 2–33 (అసెస్మెంట్ నెం. 132)గా గల ఇంటి యొక్క ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 563.81 చ.అడుగులు, టాయ్‌లెట్స్ యొక్క ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము. 64.72 చ.అడుగులు, ఇట్టి ఇంటికి గల కట్టుబడులు, పగైరాలతో సహా **డాక్యుమెంట్ నెం. : 2762/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : ఎమ్.నాని గారి భూమి. **పడమర** : నా తాలూకు స్థలము (గిప్పు ఇచ్చిన వారి స్థలం) **ఉత్తరము** : కె.శ్రీను గారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**

★**గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర** గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.

NT-338783

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## చంద్రరావుకు సన్మానం

వైరాటౌన్, అక్టోబర్ 29: ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి చంద్రరావును వారి స్వగృహంలో వైరా కల్వ సుజాత అభిమాన సంఘ నాయకులు సన్మానించారు.

మధిర, అక్టోబర్ 29: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పసుమర్తి చంద్రరావును మధిర మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల నాయకులు సన్మానించారు.

## చీరెల పంపిణీ

కారేపల్లి, అక్టోబర్ 29: మండలంలోని సింగరేణి పంచాయతీ బీసీకాలనీలో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ మంగళవారం 50 కుటుంబాల మహిళలకు దీపావలి కానుకగా చీరెలు అందజేశారు.

## కొనుగోలు కేంద్రాలపై అవగాహన

పెనుబల్లి, అక్టోబర్ 29: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంయుక్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మంగళవారం పెనుబల్లిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ అధికారి ప్రసాదరాజు, తహసీల్దార్ గంటా ప్రతాప్‌లు ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు, ఎఫ్ఏక్యూ నామ్స్‌పై అవగాహన కల్పించారు.

# ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

మహిళా డెయిరీ లోగో ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, కలెక్టర్

మధిర, అక్టోబర్ 29: దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రెడ్డిగార్డెన్స్‌లో ఇందిరా మహిళా డెయిరీ లోగోను ఆయన కలెక్టరతో కలిసి ఆవిష్కరించి అనంతరం మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. మధిర అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందన్నారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. 20 వేలమంది మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి ఒక్కొక్కరికి రెండు పాడి పశువులు అందిస్తామని, వీటి రోజు దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందన్నారు. దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పీ.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీఆర్‌డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

బోనకల్లు, అక్టోబర్ 29: మండలంలోని రావినూతల నుంచి ప్రొద్దుటూరు వరకు రోడ్డు రూ.26 కోట్లతో చేపట్టనున్న పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు.

**ప్రభుత్వ కళాశాల పరిశీలన**

మధిర రూరల్, అక్టోబర్ 29: మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. మంగళవారం మధిర పర్యటనలో భాగంగా శిథిలావస్థకు చేరుకున్న జూనియర్ కళాశాలను పరిశీలించి సమగ్రంగా విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బర్రా వెంకటేశంను ఆదేశించారు. ముందుగా రూ.26కోట్లతో సిరిపురం నుండి నెమలి వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాటూరు జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని భట్టి ప్రారంభించారు.

**బీటీ నిర్మాణాలకు శంకుస్థాపన**

ఎర్రుపాలెం, అక్టోబర్ 29: మండలంలోని పలుగ్రామాల్లో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. తొలుత రూ.2 కోట్ల 75లక్షలతో మొలుగుమాడు నుంచి నాగవరప్పాడు రోడ్డుకు శంకుస్థాపన, రూ.3 కోట్ల 40 లక్షలతో చొప్పకట్ల పాలెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం రోడ్డుకు శంకుస్థాపన, రూ.90 లక్షలతో మామునూరు నుంచి రాజులదేవరపాడు రోడ్డుకు శంకుస్థాపన, రూ.2 కోట్ల 30 లక్షలతో మామునూరు వయా లక్ష్మీపురం నుంచి బుచ్చిరెడ్డిపాలెం రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

సత్తుపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, అక్టోబర్ 29: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం మండలంలోని గంగారం, తుంబూరు, కాకర్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తూ సన్నధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు.

వేంసూరు, అక్టోబర్ 29: సన్నరకం వరి ధాన్యం క్వింటాకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. మండలంలోని చౌడవరంతండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.

పెనుబల్లి, అక్టోబర్ 29: ఐకేపీ ఆధ్వర్యంలో కల్లూరులో ఏర్పాలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నిర్మలాదేవీ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తారన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

కారేపల్లి, అక్టోబర్ 29: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్ మంగళవారం తెలిపారు. స్థానిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రేమ్‌కుమార్, సోనియా, నిక్షిత, దీపిక, చరణ్, రాకేష్, యామిని, అభిలాష్‌కుమార్, సాయి, త్రిశ ఎంపికైనటు పేర్కొన్నారు.

## సొసైటీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

పెనుబల్లి, అక్టోబర్ 29: కల్లూరు కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ పరిధిలో చిన్నకోరుకోండి ప్రాథమిక సహకార సంఘానికి బ్యాంకు రుణాల వసూళ్లలో లక్ష్యాలను అధిగమించేందుకు సహకరించిన చిన్నకోరుకోండి సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, సీఈవో వేల్రాద్రి, వైస్‌చైర్మన్ కనకారావును మంగళవారం బ్యాంకు అధికారులు సన్మానించి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు పాలెపు రామారావు, నర్వనేని అంజయ్య, బోబోలు లక్ష్మణరావు, సీఈవోలు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఇంటర్నేషనల్ దినోత్సవం

మధిర, అక్టోబర్ 29: తొమ్మిదవ ఆయుర్వేద ఇంటర్నేషనల్ దినోత్సవం సందర్భంగా మధిరలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ధన్వంతరి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు, ఎస్‌డీ ఆన్సర్, ఎ.నాగరత్నమ్మ, హెహెచ్‌సీ దెందుకూరు వైద్యసిబ్బంది డాక్టర్ జాహ్నవి, సీహెచ్‌వో వడ్లమూడి వెంకటేశ్వర్లు, హెచ్‌వో ఎస్.గోవిందు, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, రత్నమాల, లీల, రాజేశ్వరి, లక్ష్మి, భారతి, ఆశావర్కర్ ప్రశాంతి, సుజాత, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలి'

ఖమ్మం సిటీ, అక్టోబర్ 29: ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం అక్టోబర్ 25న ప్రారంభమైన 1000 కిలోమీటర్ల పాదయాత్ర మంగళవారం ఖమ్మానికి చేరుకుంది. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ.. వర్గీకరణకు అనుకూలమంటూ శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం.. ఓట్లు వేసి గెలిపించిన మాలలకు అన్యాయం చేయడమేనని అన్నారు.

## ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా కళావతీబాయి

ఖమ్మం సిటీ, అక్టోబర్ 29: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారిగా డాక్టర్ కళావతీబాయి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం తెలంగాణ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఆదేశాలు అమలు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, ఇటీవల మహబూబాబాద్ నుంచి బదిలీపై ఖమ్మానికి వచ్చిన డాక్టర్ కళావతీబాయి.. ప్రస్తుతం జిల్లా సార్వజనీన ఆసుపత్రి ఆర్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు.

## 'అన్నం'కు యంగ్ ఇండియన్స్ సేవా పురస్కారం

పురస్కారం అందుకుంటున్న అన్నం శ్రీనివాసరావు

రఘునాథపాలెం, అక్టోబర్ 29: ఖమ్మానికి చెందిన అన్నం సేవా ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావు 'యంగ్ ఇండియన్స్ సేవా పురస్కారం–2024' అందుకున్నారు. దేశ వ్యాప్తంగా పలు రంగాల్లో విశేష సేవలందిస్తున్న 70 మందికి భద్రాద్రి జిల్లాకు చెందిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ బాధ్యులు పురస్కారాలు అందజేశారు. జిల్లా నుంచి అన్నం శ్రీనివాసరావుకు అవకాశం దక్కింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నుంచి అన్నం ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## కబడ్డీ జట్టుకు నయాబజార్ కళాశాల విద్యార్థి

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: ఖమ్మం నయాబజార్ కళాశాల విద్యార్థి గౌతమ్ రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేఎస్ రామారావు మంగళవారం తెలిపారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొననున్నట్లు చెప్పారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థిని అధ్యాపకులు అభినందించారు.

## ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో వర్క్‌షాప్

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ అనే అంశంపై సీఆర్ఐఎస్‌పీ, ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలలో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల నాక్ గ్రేడింగ్, ఎన్ ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఐడీపీ గురించి అవగాహన కల్పించారు.

## ఎస్‌బీఐటీలో 'యాంటీ నార్కోటిక్స్' సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: ఖమ్మంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలలో 'యాంటీ నార్కోటిక్స్' అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలని సూచించారు.

## వలస కూలీలకు రగ్గుల పంపిణీ

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 29: సత్తుపల్లికు చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ వలస కూలీలకు మంగళవారం రగ్గులను అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు ప్రాంతం నుంచి మండలంలోని బుగ్గపాడు ప్రాంతంలో సీతారామప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చిన వలసకూలీలు సుధారాణి వారికి రగ్గులు, చిన్నపిల్లలకు స్వెట్టర్లు అందజేశారు.

## సమగ్ర ఇంటింటి సర్వేపై సూపర్‌వైజర్లకు శిక్షణ

సత్తుపల్లి, అక్టోబర్ 29: సమగ్ర ఇంటింటి సర్వేపై మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ యోగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. సమగ్ర సర్వేపై సోమవారం హైదరాబాద్‌లో జిల్లాలోని ఆరుగురు టీవోటీలు శిక్షణ తీసుకున్నారన్నారు. శిక్షణ తీసుకున్న డీఎస్‌వో శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి 150 ఇళ్లకు ఓ ఇన్యుమరేటర్‌ను నియమించామని, ప్రతి 10 మంది ఇన్యుమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించామన్నారు.

## పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి

సత్తుపల్లి, అక్టోబర్ 29: చిన్ననాటి నుంచే పుస్తకం చదవడం అలవాటు చేసుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు జువ్వాది వెంకటేశ్వరబాబు అన్నారు. మంగళవారం విశ్వశాంతి విద్యాలయం, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. చదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. పసుపులేటి నాగేశ్వరరావు, ముదిగొండ కృష్ణయ్య పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

పెనుబల్లి, అక్టోబర్ 29: మండలంలోని మండాలపాడు రెవెన్యూ గ్రామంలో మంగళవారం విద్యుత్‌శాఖ లంకపల్లి సెక్షన్ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ భూజేంద్రకుమార్ మాట్లాడుతూ.. రైతులు పంట పొలాలకు వినియోగించుకునే కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, దీనిద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు.

## మున్నేరు వరద బాధితులకు సరుకుల పంపిణీ

ఖమ్మం వ్యవసాయం, అక్టోబర్ 29: రతన్‌టాటా చేపట్టిన ప్రతి వ్యాపారంలో ప్రజలు 65 శాతం భాగస్వాములుగా ఉండడం అభినందనీయమని ఎన్ఎస్ఎం అమరేసి సాహూ, జెడ్ఎస్ఎం భానుప్రకాశ్, ఆర్ఎస్ఎం అశోక్ మెట్రీ అన్నారు. మూడు వేల మున్నేరు వరద బాధిత కుటుంబాలకు జిల్లా టాటా క్యాపిటల్ మైక్రో ఫైనాన్స్ మేనేజర్ కంచర్ల రవికిరణ్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని వర్తక సంఘం భవనంలో మంగళవారం వారు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.

## కార్పొరేటర్ జగన్ మృతికి మంత్రులు, నేతల నివాళి

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు

రఘునాథపాలెం, అక్టోబర్ 29: ఖమ్మం 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ మోహన్‌రావు (జగన్) సోమవారం గుండెపోటుతో మృతి చెందిన విష యం తెలిసిందే. కాగా, బల్లేపల్లిలోని స్వగృహానికి మంగళవారం చేరుకున్న ఆయన భౌతికకాయాన్ని మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్‌దత్, మేయర్ పునకొల్లు నీరజ, బీఆర్ఎస్ నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, రామ్మోహన్ సహా పలు రాజకీయ పార్టీల ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## అదనపు కలెక్టర్‌గా శ్రీనివాసరెడ్డి బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

మామిళ్లగూడెం, అక్టోబర్ 29: ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన పీ.శ్రీనివాస రెడ్డి ఖమ్మంలోని ఐడీవోసీలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు..

**రూరల్ సబ్‌డివిజన్ రక్తదాన శిబిరంలో సీపీ సునీల్‌దత్**

శిబిరంలో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

కూసుమంచి(నేలకొండపల్లి), అక్టోబర్ 29: ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని సీపీ సునీల్‌దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్‌డివిజన్ పరిధిలోని నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఎక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినా రక్తదానం చేయాలని ప్రజలను కోరారు. ఏసీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నాలుగు మండలాల నుంచి అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసి శిబిరం సక్సెస్ కావడంతో సీపీ రూరల్ ఏసీపీ, సిబ్బందిని అభినందించారు. సీఐ సంజీవ్, ముదిగొండ సీఐ వో.మురళి, ఎస్సై సంతోష్, నాగరాజు, పలువురు ఎస్సైలు, సిబ్బం